# 274కు చేరిన మృతులు

- **దర్యాప్తునకు హైలెవెల్ కమిటీ**



**టీ మీడియా, జూన్ 13 , అహ్మదాబాద్ :**
గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య పెరుగుతోంది. గురువారం మధ్యాహ్నం ఎయిరిండియా విమాన కుప్పకూలగా, మృతుల సంఖ్య 274కు చేరింది. ఈ మేరకు అధికారులు తాజాగా ప్రకటించారు. వారిలో 241 మంది విమానంలోని ప్రయాణికులతోపాటు సిబ్బంది ఉన్నారు. మెడికోల వసతి గృహ సముదాయంలో ఉన్న కొందరు మరణించినట్లు చెప్పారు.

**ఒక్కరు తప్ప అంతా సమాధి!**
అహ్మదాబాద్ నుంచి లండన్? బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్? లైనర్ విమానం ప్రమాదానికి గురైంది. టేకాఫ్ అయిన కొంతసేపటికే ఎయిర్?పోర్ట్ సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది వసతి సముదాయం వద్ద కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో 230 మంది ప్యాసింజర్లు, ఇద్దరు పైలట్లు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో విశ్వాస్ కుమార్ అనే ప్రయాణికుడు తప్ప అంతా మరణించారు.

**274కు చేరిన మృతుల సంఖ్య**
అయితే విమానం కూలగా, బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయం దాదాపు ధ్వంసమైంది. అంతులో 24 మంది మరణించరాని అధికారులు చెప్పగా, ఇప్పుడు ఆ సంఖ్య 33రి చేరిందని అధికారులు శనివారం ఉదయం వెల్లడించారు. ఇప్పటి వరకు మొత్తం విమానం కూలిన ఘటనలో 274 మంది చనిపోయినట్లు ప్రకటించారు.

**మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు**
మరోవైపు, విమాన ప్రమాదంపై మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేయనుంది కేంద్ర పౌరవిమానయాన శాఖ. ఘటన ఎలా జరిగిందన్న దానిపై దర్యాప్తు జరిపేందుకు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి గగనతల ప్రమాదాలు జరగకుండా కఠినమైన ఫ్రేమ్‌వర్క్‌ను కమిటీ ప్రతిపాదించనుందని తెలిపింది. కమిటీ స్వతంత్రంగా పనిచేయనుందని పేర్కొంది. ప్రస్తుతం ఘటనపై సంబంధిత అధికారుల సాంకేతిక దర్యాప్తు యథావిధిగా కొనసాగనుందని స్పష్టం చేసింది.

**ప్రమాద స్థలికి అధికారులు**
ఎయిరిండియా విమానం కూలిపోయిన ప్రదేశానికి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అధికారులు చేరుకున్నారు. ప్రమాదస్థలిని పరిశీలించారు. మరోవైపు క్రాష్ సైట్‌లో ఛిన్నాభిన్నమైన విమానం అవశేషాలను అధికారులు పరిశీలించారు.

# ఉపాధ్యాయుల 'నకిలీ' మాయ

- **34 మంది పోస్టింగ్‌లు నిలిపివేత**

**టి మీడియా, జూన్ 14, హైదరాబాద్ బ్యూరో :**
నకిలీ ధ్రువపత్రాలతో కొందరు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైనట్లు గుర్తించిన నేపథ్యంలో వారి విద్యార్హతలపై ఇంటెలిజెన్స్? అధికారులు విచారణను ప్రారంభించారు. హైదరాబాద్? జిల్లాలో డీఎస్సీ-2024 ఉత్తీర్ణులైన వారిలో 34 మంది అభ్యర్థులు నకిలీ పత్రాలు సమర్పించినట్లు తేలడంతో వారికి నియామక పత్రాలు ఇవ్వనేలేదు. తాజాగా హైదరాబాద్?లోని ఓ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు రిజర్వేషన్? పొందేందుకు నకిలీ కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి ఉద్యోగంలో చేరినట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించారు. దీంతో ఆమెను విధులకు హాజరు కావొద్దని విద్యాశాఖ ఆదేశించింది. అక్రమాలు ఎప్పుడు, ఎలా జరిగాయో తేల్చాలంటూ ఇంటెలిజెన్స్? అధికారులను విద్యాశాఖ కోరింది. దీంతో ఈ 35 మందితో పాటు మరికొందరి విద్యార్హతలపైనా అధికారులు విచారణ చేపట్టారు. నియామక పత్రాలు ఇవ్వకుండా నిలిపివేసిన 34 మందిలో 11 మంది హైదరాబాద్?లోని ఒక ప్రభుత్వ కార్యాలయంలో పొరుగు సేవల విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే అదే సమయంలో ఏపీలో డీఎడ్? చదివినట్లు సర్టిఫికెట్లు తీసుకున్నారని తేలింది.తరగతులకు హాజరు కాకుండానే : తరగతులకు హాజరు కాకుండానే వీరు డీఎడ్? పూర్తి చేసినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు. మిగిలిన 23 మంది హైదరాబాద్?లోని ప్రైవేటు స్కూళ్లలో చదివినట్లు పత్రాలు సమర్పించి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపిక అయ్యారు. పొరుగు జిల్లాలకు చెందిన వీరంతా హైదరాబాద్? స్థానికత కోసం నగరంలోని మూతపడిన ప్రైవేటు పాఠశాలల్లో చదివినట్లు తప్పుడు బోనఫైడ్? పత్రాలు సమర్పించినట్లు తేలింది.





## డీఎన్ఏ మ్యాచ్ తర్వాత..

- **తొలి మృతదేహాన్ని కుటుంబానికి అప్పగింత**

**టీ మీడియా,జూన్ 14,అహ్మదాబాద్:**
గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో (Air India Plane Crash) మరణించిన వారిని డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. డీఎన్ఏ మ్యాచింగ్ తర్వాత నిర్ధారించిన తొలి మృతదేహాన్ని బాధిత కుటుంబానికి శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విషాద వాతావరణం నెలకొన్నది. దుఃఖిస్తున్న బంధువులు మృతదేహాన్ని అందుకున్నారు. గుజరాత్ మంత్రి జగదీష్ విశ్వకర్మ ఈ సందర్భంగా అక్కడ ఉన్నారు. అధికారిక ఎస్కార్ట్‌తో మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించారు.కాగా, విమాన ప్రమాదంలో ప్రయాణికులు, సిబ్బంది, ఇతర వ్యక్తులతో సహా 270 మందికిపైగా మరణించారు. విమానంలో మంటల వల్ల చాలా మంది సజీవదహనమయ్యారు. ఈ నేపథ్యంలో డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులందరినీ గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.మరోవైపు హోం శాఖ సహాయ మంత్రి హర్ష్ సంఘవి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. డీఎన్ఏ పరీక్షల ప్రక్రియను సమీక్షించారు. ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్), హోం శాఖ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. బాధితులను గుర్తించి, మృతదేహాలను వీలైనంత త్వరగా వారి కుటుంబాలకు అప్పగించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని హర్ష్ సంఘవి తెలిపారు.



## నిరుపేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు

**టీ మీడియా, జూన్ 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని నిరుపేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు అందలేదని వనపర్తి పట్టణం ఆరో వార్డులో యువ నాయకుడు గౌనికాడి యాదయ్య అరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆరో వార్డులో నిరుపేదలు సుమారు 300 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 13 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ మాత్రమే ఇచ్చారు అన్నారు.ఆరో వార్డులో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక గుడిసెలు,రేకులు, వేసుకొని దుర్భర పరిస్థితిలో ఉన్నారు అన్నారు. అలాగే ఇండ్లు కట్టుకునే స్తోమత లేక కిరాయి ఇండ్లలో ఉంటున్నారు. కొందరైతే చిన్న గదులలో పెద్ద కుటుంబాలతో ఉంటున్నారు. ఈ నిరుపేదల పరిస్థితిని వనపర్తి శాసనసభ్యులు అయినటువంటి తూడిమేఘరెడ్డి , వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు.



## ఇసుక దందా బంద్

- **మంత్రి వివేక్వెంకటస్వామి హుకుం**

**టీ మీడియా, జూన్ 14,చెన్నూర్:**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక దందాలను వెంటనే నిలిపి వేయాలని కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హుకుం జారీ చేశారు. చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి మంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా శనివారం మధ్యాహ్నం నియోజకవర్గంలోని ఇందారం చేరుకున్నారు.మంత్రికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇందారం, రసూలపల్లి, జైపూర్, భీమారంలో కార్నర్ మీటింగ్లో మంత్రి మాట్లాడుతూ%ౌ% రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో మైనింగ్, కార్మిక మంత్రి పదవులను అప్పగించిందని, ఆ శాఖలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తన ఇలాఖలో ఎలాంటి అక్రమ దందాలు సాగనివ్వనని ఇది తన హెచ్చరిక అని అన్నారు. ఎలాంటి అక్రమాలు జరిగినా పోలీసులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజాయితీగా పని చేస్తూ ప్రజలకు సేవకులుగా ఉందామని నాయకులకు పిలుపునిచ్చారు. తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన మంత్రికి నాయకులు కార్యకర్తలు, ఘనంగా స్వాగతిస్తూ భారీ బైక్ ర్యాలీ



## ఏఐసీసీ సెక్రటరీకి శాలువాతో సన్మానం

**టీ మీడియా,జూన్ 14, వనపర్తి బ్యూరో:**
వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మొదటి సారి వచ్చిన సందర్భంగా ఏఐసీసీ సెక్రటరీ పి.విశ్వనాథన్ కి మార్యదపూర్వకంగా శాలువాతో సన్మానం చేసినజిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపీసీ నేషనల్ హెడ్ ( హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) ,పిసిసి అబ్జర్వర్ సంజీవ్ ముదిరాజ్, రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వనాథన్ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానం చేయడం జరిగింది.



## ఆరు రోజుల యోగా శిబిరం

**టీ మీడియా,జూన్ 14, గోదావరిఖని :**
రామగుండం ఎన్టిపీసి జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఆరు రోజుల యోగా శిబిరం ప్రారంభమైంది.ఆరు రోజుల యోగా శిబిరాన్ని శనివారం జ్యోతి ఫంక్షన్ హాల్‌లో చందన్ కుమార్ సమంతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్అండ్టి నాయకత్వంలో ప్రారంభించారు.రాఖీ సమంత,అధ్యక్షుడు, డిఎంఎస్.ఈ కార్యక్రమం జ్యోతి వెలిగించి సాంప్రదాయకంగా ప్రారంభించారు.జూన్ 21న. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించబడిన ఈ వారం రోజుల శిబిరం 2025 జూన్ 14 నుండి 20 వరకు షెడ్యూల్ చేయబడిందని, ఉద్యోగులందరు,వారి కుటుంబ సభ్యులకు పాల్గొనాలని ఈ యోగా యొక్క సాధారణ అభ్యాసం ద్వారా సంపూర్ణ శ్రేయస్సును ప్రోత్సహించడం లక్ష్యంగా ఎన్టిపిసి పెట్టుకుందని అన్నారు.తన ప్రారంభ ప్రసంగంలో,చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ,శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా యొక్క కీలక పాత్రను వివరించారు.ఇందులో పాల్గొనే వారందరినీ ఆరోగ్యకరమైన,మరింత సమతుల్య జీవితం కోసం యోగాను వారి దినచర్యలో చేర్చలని ప్రోత్సహించాడు.ఎ.విజయ కుమార్ యోగా ట్రైనర్‌గా సెషన్లకు నాయకత్వం వహిస్తున్నారు.ఈ శిబిరం జనరల్ మేనేజర్లు,డిపార్ట్మెంట్ హెడ్స్,డిఎంఎస్ సభ్యులు, ఉద్యోగులు,వారి కుటుంబాల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. 100 మందికి పైగా వ్యక్తులు ఈ శిబిరంలో చేరారు, ఇది ఆరోగ్యం,ఆరోగ్యానికి పెరుగుతున్న అవగాహన, నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు.






## ఎమ్మెల్యే ఇంట్లో
# వ్యక్తి ఆత్మహత్య

**అనుమానం వ్యక్తం చేస్తున్న విపక్ష నేతలు! -**

**టీ మీడియా, జూన్ 14,ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఇంట్లో వ్యక్తిగత పనులు చేసే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, యాదగిరిగుట్ట ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో గంధమల్ల రవి అనే వ్యక్తి (38) పని చేసే వాడు. అయితే రవి శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే నివాసంలోని టెర్రస్ పైన ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. విషయం గుర్తించి, అతని మృతదేహాన్ని అర్ధరాత్రి భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.మృతుడికి భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆసుపత్రికి వెళ్లి రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవి ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు. అయితే స్థానిక బీఆర్ఎస్, బీజేపీ నేతలు రవి ఆత్మహత్యపై అనుమానాలు, ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.



## జూబ్లీహిల్స్‌లో
# పెరగనున్న ఓటర్లు..

**-తుది జాబితాపై ఎన్నికల అధికారుల కసరత్తు**

**టీ మీడియా, జూన్ 14, హైదరాబాద్,:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ తుది ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ (ఎలక్షన్) మంగతాయారు గత రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో త్వరలో ఇక్కడ ఉప ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ త్వరలో ప్రకటించనున్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో ఈఆర్ఓ జాకియా సుల్తానా ఆధ్వర్యంలో ఏఆర్వో, ఖైరతాబాద్ తహసీల్దార్ నయీముద్దీన్ ఇతర ఏఈఆర్వోలు బూత్ స్థాయి ఎన్నికల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతివారం రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తూ పారదర్శక ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియ సుల్తానా ఆధ్వర్యంలో తుది ఓటరు జాబితా సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ స్థాయిలో ఓటరు జాబితా ప్రక్షాళనపై అధికారులు దృష్టి సారించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుతో ఇప్పటికే ఇక్కడి నుంచి తరలి వెళ్లిన వారితో పాటు వివిధ కారణాలతో నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిన వారి పేర్లు.. మృతి చెందిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి ఏడాది జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ 1 వ తేదికి 18 ఏండ్లు నిండిన వారి నుంచి ఆన్ లైన్, ఆఫ్ లైన్ లలో దరఖాస్తు లు స్వీకరిస్తూ నాలుగు సార్లు ఓటరు నమోదును చేపడుతున్న ఎన్నికల అధికారులు కొత్త ఓటర్ల పై దృష్టి పెడుతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ముమ్మరంగా చేపడుతున్నారు.

3,90,864 మంది ఓటర్లు..

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 329 పోలింగ్ బూత్‌ల పరిధిలో 3,90,864 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 2,03,406 పురుషులు, 1,87,434 మంది మహిళలు, 24 మంది ఇతరులు ఉన్నారు. జూబ్లీహిల్స్‌లోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో పక్కా ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఓటరు నమోదు.. సవరణలు చేపట్టనుండటంతో జూబ్లీహిల్స్ ఓటర్లు మరింత పెరగనున్నారు.



# మావోయిస్టులకు ఎదురుదెబ్బ..

**-ఎన్‌కౌంటర్‌లో నలుగురు హతం**

**టీ మీడియా, జూన్ 14,బాలాఘాట్ :**మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో శనివారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు మహిళా మావోలు ఉన్నారు. నక్సల్ ప్రభావిత బిత్లి పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రాంతంలోని పచామా దాదర్ దట్టమైన అడవిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. పోలీసులు, హాక్ ఫోర్స్ సంయుక్త బృందం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఎన్‌కౌంటర్ జరిగింది. నక్సల్స్ నుంచి పెద్దమొత్తంలో మందుగుండును స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు.. పచామా దాదర్ దట్టమైన అడవుల్లో మావోల కదలికలపై పోలీసులకు పక్కా సమాచారం అందింది. దాంతో భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలో మావోయిస్టులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతా బలగాలు సైతం తిరిగి కాల్పులు జరుపడంతో నలుగురు మావోలు మరణించారు.మావోయిస్టుల నుంచి గ్రెనేడ్ లాంచర్, ఎస్ఎల్ఆర్, నాలుగు రైఫిల్స్, ఇతర ఆయుధాలు, సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన వారంతా జీఆర్‌బీ (గోందియా-రాజ్‌నంద్‌గావ్-బాలాఘాట్)కు చెందిన వారని ఎస్సీ ఆదిత్య మిశ్రా తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు ఎస్సీ పేర్కొన్నారు. ఇంకా అటవీ ప్రాంతంలో మావోలు ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఇటీవల బాలాఘాట్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆదిత్య మిశ్రా.. మిషన్-2026లో భాగంగా మావోల నిర్మూలనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో కన్హాలోని సూఫ్‌ఖర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మహిళా నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఆశా, షీలా, రంజిత, లఖే? మరావి ఉన్నారు. నలుగురిపై రూ.62లక్షల రివార్డు ఉంది.